VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

# కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 8
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
ఆదివారం 11 మే 2025

## నేషన్ ఫస్ట్ అందరి నినాదం కావాలి

- భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ శుభపరిణామం
- దేశ సమగ్రతకు ప్రధాని, కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా తెలుగుజాతి అండగా ఉంటుంది
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు







**అమరావతి,కలంకౌంటర్ :** మనం ఏ పరిస్థితుల్లో ఉన్నా నేషన్ ఫస్ట్ నినాదంతో దేశాన్ని కాపాడుకోవాల్సి ఉందని, ఏ సమస్య వచ్చినా భారతదేశంలో ఉండే ప్రతి ఒక్కరూ సంఘటితంగా ఉండాల్సిన బాధ్యత అందరిపై ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచ శాంతిని ఉగ్రవాదం పట్టి పీడిస్తోందని, తీవ్రవాదం, ఉగ్రవాదం దేశంలో అనిశ్చిత పరిస్థితులకు, ఆర్థిక ఇబ్బందులకు కారణం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో రాజ్ భవన్‌లో శనివారం గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్ ఫెయిత్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు.

**పహల్గాంలో మారణకాండ సృష్టించారు..** పహల్గాంలో ఉగ్రవాదులు మారణకాండ సృష్టించారు. ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఇది పర్యాటకులపై జరిగిన దాడి కాదు... దేశ శాంతి సుస్థిరతను దెబ్బతీసే అంశం. మనందరం కులమతాలకు అతీతంగా ముక్తకంఠంతో ఉగ్రదాడిని ఖండించాం. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యుల బాధను ఎవరూ తీర్చలేరు. ఉగ్రవాదుల కాల్పుల్లో మన రాష్ట్రానికి చెందిన ఇద్దరు పర్యాటకులు చనిపోయారు. మన దేశం ఉగ్రవాదంపై పోరాడుతోంది. పహల్గాం కాల్పుల తర్వాత సరిహద్దుల్లో ఐదారు రోజులుగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పాడ్డాయి. ఈ సమయంలో మన త్రివిధ దళాలు వీరోచితంగా పోరాడాయి. ఈ పోరాటంలో కొందరు సైనికులు, పౌరులు ప్రాణాలు కోల్పోయారు. యుద్ధంలో మన రాష్ట్రానికి చెందిన వీర సైనికుడు మురళీ నాయక్ ప్రాణాలు వదిలారు. 25 ఏళ్ల వయసులో దేశ రక్షణ కోసం ప్రాణాలు వదిలారు. తన దేహంపై జాతీయ జెండా కప్పుకుని చనిపోతానని చెప్పి వీరోచితంగా పాకిస్తాన్‌తో పోరాడి మురళీనాయక్ చనిపోయారు.

**ప్రజల్ని బాధపెట్టే ఉగ్రవాదాన్ని ఉపేక్షించం..** ఇతర దేశాలను దెబ్బతీసే ఆలోచన భారతదేశం చేయదు. మనదేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూనే ఎవరైనా మనమీదకు వస్తే గట్టిగా సమాధానమిస్తాం. ప్రజల్ని బాధపెట్టే తీవ్రవాదం, ఉగ్రవాదాన్ని ఎప్పటికీ ఉపేక్షించం. దేశంలోని ప్రతి కులం, ప్రాంతం, మతం దేశంకోసం పని చేస్తామని చెప్పాయి. ప్రజాస్వామ్యంలో విభేధాలు ఉండొచ్చు, అభిప్రాయలు, సిద్ధాంతాలను ఏకీభవించకపోవచ్చు. కానీ రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసం ఎప్పుడూ వెనకడుగు వేసిన సందర్భాలు లేవు. మత విద్వేషాలు లేని రాష్ట్రం ఏపీ. అందుకే ఇక్కడ అన్ని మతాల ప్రతినిధులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసుకున్నాం. దేశ రక్షణలో ప్రాణాలు పోగొట్టుకున్న సైనికుల త్యాగాన్ని మనం గుర్తు చేసుకుని సంఘీభావంగా ఉండాలి. భారతదేశం చేసే పోరాటానికి సంఘీభావాన్ని తెలియజేయాలి.



## 4 గంటలు గడవక ముందే..

- కాల్పుల విరమణ ఉల్లంఘించిన పాక్
- 12 న చర్చలు
- పాక్ పై భారత్ నిర్ణయాలు యథాతథం



ట్రంప్ జోక్యంతో కాల్పుల విరమణ ప్రకటించి 4 గంటలు గడవక ముందే కాల్పుల విరమణ ఉల్లంఘించిన పాక్. జమ్మూ కాశ్మీర్ లో కాల్పులకు తెరతీసింది.ప్రపంచ దేశాలు విస్మయానికి గురయ్యాయి.ఇలా ఎందుకు జరిగిందంటూ పాక్ లో దుమారం రేగింది.పాక్ ప్రభుత్వానికి,సైన్యానికి విబేధాలు కారణమా?ఉగ్రవాదులు చేతిలో సైన్యం ఉందా?ప్రభుత్వ ప్రకటనలు మాకు సంబంధం లేదని చాటుకున్నారా?అన్న చర్చ సాగుతోంది. ఏ క్షణం ఏమి జరుగుతుందో తెలియదు.ఎలాంటి వార్తలు వినాల్సి వస్తుందో టెన్షన్ టెన్షన్..రెండు దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు.ఏప్రిల్ 22 పెహల్గం లో 26 మంది టూరిస్టు లను ఉగ్రవాదులు పొట్టనపెట్టుకున్న తీరు దేశమంతా నేటికీ కళ్ల ముందే ఉంది.ఆ తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పాక్ ను గజగజ లాడించింది. చీకటి పడితే చాలు భారత్ పైకి భారీగా డ్రోన్ లు ,మిస్సైల్స్ జనావాసాలు పైకి పంపడం దేశ ప్రజల్లో ఆందోళన .. బిక్కు బిక్కు మంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కొన్ని ప్రాంతాల పౌరులు క్షణం ఒక యుగంలా గడిపారు.ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జోక్యం చేసుకుని ఇరు దేశాల విదేశాంగ శాఖ కార్యదర్శులతో మాట్లాడి కాల్పుల విరమణ జరిగేలా చేశారు.తొలుత ఈ విషయం ట్రంప్ ట్వీట్ చేశారు. కొద్ది సేపటికే భారత్ విదేశాంగ శాఖ కార్యదర్శి మిస్రీ అధికారికంగా కాల్పుల విరమణ నిర్ణయం ప్రకటించారు. పూర్తి స్థాయి యుద్ధానికి మోదీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వార్తలు వెలువడిన కొద్ది సేపటికే ట్రంప్ కాల్పుల విరమణ ట్వీట్ చేయడం ఆసక్తికర పరిణామం.వేగంగా మారిన పరిణామాలు పట్ల దేశ వ్యాప్తంగా చర్చ సాగుతోంది.చైనా కూడా ఇరుదేశాలకు ఆమోద యోగ్యం అయితే తాను మధ్యవర్తిత్వం వహిస్తానని ప్రకటన చేయడం గమనార్హం.ఇదిలా ఉంటే ఏ ప్రాతిపదికన కాల్పుల విరమణ చేశారు ?మోదీ వ్యూహం ఏమిటి?ట్రంప్ నుంచి ఏదైనా హామీ లభించిందా?ఇలా వివిధ రకాల చర్చలు నడుస్తున్నాయి.అయితే పాక్ విషయం లో ప్రస్తుతం ఉన్న యథాతథ స్థితి ఉంటుందని కేంద్రం ప్రకటించింది.12 న ఇరుదేశాలు అధికారులు చర్చలు జరపబోతున్నారు.ఆ చర్చలు తర్వాత భారత్ నిర్ణయం ప్రకటిస్తామని భారత్ స్పష్టంచేస్తోంది



**ఉల్లంఘన....** కాల్పుల విరమణ శుభ పరిణామంఅనుకుని 4 గంటలు గడవక ముందే పాక్ కాల్పుల విరమణ ఉల్లంఘించడ%శీ% ప్రపంచ దేశాల్ని విస్మయ పరిచింది.పాక్ విజ్ఞప్తి మేరకు ట్రంప్ జోక్యం చేసుకోవడం భారత్ దే పైచేయి. భారత్ ఎక్కడా చర్చలకు సిద్ధమని ప్రకటించకపోవడం గమనార్హం.ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రధాని వ్యూహం,త్రివిధ దళాలు సామర్థ్యం పాక్ పై జరిగిన దాడులే స్పష్టం చేశాయి.

**అమెరికా పరువు తీసిన పాక్..** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జోక్యంతో కాల్పుల విరమణ ప్రకటించి 4 గంటలు గడవక ముందే విరమణ ఉల్లంఘన చేసిన పాక్ అంతర్జాతీయ స్థాయిలో అమెరికా పరువు తీసింది. సైన్యానికి ఇష్టం లేదా?తెర వెనుక పాక్ ను ఎవరు నడిపిస్తున్నారు?

–(రవికుమార్)

## ఉగ్రవాదంపై భారత్ వైఖరి మారదు: జైశంకర్

- ఉగ్రవాదంపై భారత్ దృఢమైన, రాజీలేని వైఖరి
- భవిష్యత్తులోనూ ఇదే వైఖరి కొనసాగింపు
- కాల్పుల విరమణ, సైనిక చర్యల నిలుపుదలపై భారత్-పాక్ మధ్య అవగాహన
- కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ప్రకటన

ఉగ్రవాదం విషయంలో భారత్ ఎల్లప్పుడూ దృఢమైన, రాజీలేని వైఖరిని అవలంబిస్తోందని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని దాని అన్ని రూపాల్లోనూ భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, భవిష్యత్తులో కూడా ఇదే విధానాన్ని కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. మరో కీలక పరిణామంగా, కాల్పుల విరమణతో పాటు సరిహద్దుల్లో సైనిక చర్యలను నిలిపివేసేందుకు భారత్, పాకిస్థాన్ మధ్య ఒక అవగాహన కుదిరిందని మంత్రి జైశంకర్ వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించే దిశగా ఈ ఒప్పందం దోహదపడుతుందని భావిస్తున్నారు. ఈ మేరకు రెండు దేశాలు పరస్పరం అంగీకారానికి వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవగాహన ద్వారా సరిహద్దు ప్రాంతాల్లో శాంతియుత వాతావరణం నెలకొంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

– (రవికుమార్)

### కాల్పుల విరమణ ప్రకటన శుభపరిణామం: సీఎం చంద్రబాబు


**అమరావతి,కలంకౌంటర్ :** భారత్– పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ప్రకటన శుభపరిణామమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉద్రిక్తతల సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారి విషయంలో సంతాపం వ్యక్తం చేశారు. దేశ భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా మద్దతు తెలపాలని.. దేశమే ముందు అనేది అందరి నినాదం కావాలని పిలుపునిచ్చారు. దేశానికి కష్టమొస్తే సంఘ టితంగా ఉండాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని స్పష్టం చేశారు. "ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న అతిపెద్ద సమస్య ఉగ్రవాదం. దేశ రక్షణ కోసం జరిగిన వీరోచిత పోరాటంలో అగ్నివీర్ మురళీనాయక్ వీరమరణం పొందటం బాధాకరం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూ.. ఎవరు మనపైకి వచ్చినా ఉపేక్షించేది లేదు. ప్రజాస్వామ్యంలో అభిప్రాయభేదాలు ఉన్నా.. దేశ సమగ్రత విషయంలో అందరం ఏకతాటిపైకి రావడం గొప్ప విశేషం. మత విద్వేషాలు లేని రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్" అని చంద్రబాబు అన్నారు.

## జాతీయ రక్షణ నిధికి స్పీకర్ ఒక నెల వేతనం విరాళం



**అమరావతి,కలంకౌంటర్ :** జాతీయ రక్షణ నిధికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తన ఒక నెల వేతనాన్ని విరాళంగా అందజేశారు. ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా ఈ విరాళాన్ని ఆయన జమ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ మన దేశ సాయుధ దళాలు ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు చేస్తున్న ధైర్యసాహసాలు ప్రతి భారతీయునిలో గర్వాన్ని కలిగించే అంశం. దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న వీర జవాన్లకు నా వంతుగా సంఘీభావంగా నా నెలవేతనాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇచ్చాను. అని తెలిపారు. ఉగ్రవాద నిర్మూలనలో సాయుధ దళాలు ప్రదర్శిస్తున్న ధైర్యసాహసాలు దేశ ప్రజలందరికీ గర్వకారణంగా నిలుస్తున్నాయి అని అన్నారు.

VAARAHI SILKS
Threads of Luxury, Woven with love...



Patola Banaras | Kanjeevaram | Paithani | Organza | Chikankari | Soft Pattu | Muslin
Bandhini | Kanchi Tissue | Crush Tissue | Designer Tussar | Georgette | Fancy | Ikkat
VAARAHI SILKS Ph. 91000 03343 | www.vaarahisilks.com
Road No. 36, Jubilee Hills | Road No.1, Kukatpally.
SCAN TO FOLLOW US ON INSTAGRAM FACEBOOK

## కర్లపాటి ట్రస్ట్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ / కర్లపాటి ట్రస్ట్ సేవలు అభినందనీయం - తుమ్మల ప్రభాకర్ వైస్ చైర్మన్



**జగ్గయ్యపేట,కలంకౌంటర్ :** నానాటికి విస్తరిస్తున్న కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు, గత ఐదు సంవత్సరాలుగా రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించటం అభినందనీయ మని పేర్కొన్నారు. ట్రస్ట్ చైర్మన్ కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ ట్రస్ట్ ఆర్థిక వనరుల మేరకు భవిష్యత్తులో కూడా తమ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. పౌష్టికాహారాన్ని ఐదుగురు బాలలకు, ఐదుగురు వయోవృద్ధులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చారుగుండ్ల లక్ష్మీనారాయణ, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాబు,ట్రస్ట్ సిబ్బంది, శ్రేయస్సు ప్రతినిధి రాజశేఖర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ అన్నప్రసాద పంపిణీ





**కారంపూడి( పల్నాడు జిల్లా),కలంకౌంటర్ :** కారంపూడి పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద దాతల సహాయంతో ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో 300 మందికి అన్నప్రసాద భోజనాలు దాతలు .మిత్తింటి హరిప్రసాద్ ధర్మపత్ని అన్నపూర్ణ, .పాదర్తి హరి సంతోష్, కొత్తపల్లి రఘు రామారావు ధర్మపత్ని దేవి, తోకల శ్రీనివాసరావు(రాజధాని టైలర్స్) ధర్మపత్ని మంగమ్మ, .షేక్ దావుల్లా,.బొల్నేడిశ్రీనివాసరావు (లేటు) ధర్మపత్ని పద్మావతి అన్నప్రసాద భోజనాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నప్రసాద కమిటీ ఫౌండర్. భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, పల్లా భాను తేజ,గుండా మహేశ్వరి, చిన్ని అనంతలక్ష్మి, చింతల శారద, సువర్ణ, సూరే ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రత్యేక పూజలు





**మోపిదేవి,కలంకౌంటర్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అఖండ భారత్ గా వెలుగొందాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిరువోలు బుచ్చిరాజు ఆకాంక్షించారు. దేశవ్యాప్తంగా పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా మోపిదేవిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో మండల బిజెపి అధ్యక్షులు సనకా ప్రశాంత్ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బుచ్చిరాజు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో మిత్రపక్షాలతో కలిసి పూజలు నిర్వహించినట్లు తెలిపారు. పాకిస్తాన్ తో చేస్తున్న యుద్ధంలో భారతదేశానికి అఖండ విజయం సాధించాలని అలాగే సరిహద్దు రాష్ట్రాల ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలకకూడదని, సైనికులు క్షేమంగా ఉండాలని కోరుతూ పూజలు నిర్వహించినట్లు బుచ్చిరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరి, కోసూరు అన్వేష్, డోకిపర్తి బాల కోటేశ్వరరావు, కోసూరు వేణుగోపాలరావు, అవనిగడ్డ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో జన ఔషధి మందుల షాపులు

- నాణ్యమైన జనరిక్ మందులను అతి తక్కువ రేట్లకు అందించడం లక్ష్యం
- లాభాపేక్ష లేని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా నిర్వహణ
- ఏరియా, జిల్లా ఆసుపత్రుల్లోనూ ప్రవేశం పెట్టాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశం

**అమరావతి,కలంకౌంటర్ :** పెద్ద సంఖ్యలో ప్రభుత్వ ఆసుపత్రులకొచ్చే రోగుల ప్రయోజనార్థం నాణ్యమైన జనరిక్ మందులను అతి తక్కువ ధరలకే అందించడానికి అన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో జన ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయంపై సమీక్షానంతరం ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ నిర్ణయం తీసుకున్నారు. జిజిహెచ్ లలో ప్రస్తుతం జనరిక్ మెడికల్ షాపుల నిర్వాహకులు కొన్ని సందర్భాల్లో 50 నుండి 600 శాతం మేరకు లాభాలతో ఈ మందుల్ని విక్రయిస్తున్నారు. ప్రస్తుతం 16 జిజిహెచ్ లలో 23 ప్రైవేట్ జనరిక్ మెడిసిన్ స్టోర్లు ఉన్నాయి. నంద్యాల జిజిహెచ్ లో మాత్రం ఇలాంటి స్టోర్ లేదు. ప్రభుత్వాసుపత్రుల్లో జనరిక్ మందుల షాపుల్ని నిర్వహించడానికి లాభాపేక్షలేని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతిపాదనకు మంత్రి ఆమోదం తెలిపారు



**ప్రస్తుత వ్యవస్థలో లోపాలు..** జనరిక్ మందుల తయారీ మరియు వాటి ధరలను నిర్ణయించడంలోని లోపాల్ని ఉపయోగించుకుని ప్రస్తుతం అమ్మకందారులు భారీ లాభాలతో రోగులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ప్రస్తుతం 16 జిజిహెచ్ లలో పనిచేస్తున్న జనరిక్ మెడిసిన్ రిటైలర్లు జనరిక్ ఔషధాల తయారీ, ధరల నిర్ణాయక విధానంలోని లొసుగులను ఉపయోగించుకుంటూ రోగులను దోపిడీ చేస్తున్నారు. దీనికి తోడు ఈ వ్యవస్థపై తగిన నియంత్రణ లేకపోవటం వారికి అనుకూలంగా మారింది. జనరిక్ ఔషధాల తయారీదారులు తమ ఉత్పత్తులపై అధిక ఎంఆర్ పి (గరిష్ట రిటైల్ ధర)ని ముద్రించి సరఫరా చేయడాన్ని అమ్మకందారులు స్వంత ప్రయోజనాలకు వాడుకుంటున్నారు. దీంతో రిటైలర్లు వివిధ మందులపై వివిధ ప్రదేశాలలో తమ ఇష్టానుసారం డిస్కౌంట్లను అందిస్తున్నారు. ఈ ప్రక్రియలో వారు 50% నుండి 600% వరకు భారీ లాభాలను ఆర్జిస్తున్నారు. అంతేకాక వారు అవసరమైన జనరిక్ ఔషధాలలో కేవలం 30% నుండి 40% వరకు మాత్రమే అందుబాటులో ఉంచుతున్నారు. అధిక లాభార్జనను నిరోధించడంతో పాటు ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల అమ్మకాలను నిరోధించే తప్పనిసరి బిల్లింగ్ వ్యవస్థ అమలులో లేదు. అటువంటి జనరిక్ ఔషధాల నాణ్యత విషయంలో నియంత్రణ లేకపోవటం కూడా ఆందోళన కలిగించే మరో అంశం. ప్రస్తుతం ఉన్న 23 జనరిక్ దుకాణాలను స్వయం సహాయక బృందాలు మరియు ఇతర సంఘాలకు కేటాయించినప్పటికీ, ప్రైవేట్ వ్యక్తులు వాటిని భారీ లాభాలతో నడుపుతున్నట్లు తెలుస్తోంది.

**జన ఔషధి ప్రయోజనాలు..**ప్రస్తుత వ్యవస్థలోని లోపాలను పరిష్కరించి, దేశవ్యాప్తంగా రోగులకు సరసమైన ధరలకు నాణ్యమైన జనరిక్ ఔషధాలను సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 'ప్రధాన మంత్రి- భారతీయ జన ఔషధి పరియోజన' (పిఎం-బిజెపి)ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద, భారత ప్రభుత్వ ఔషధాల శాఖ జన ఔషధి దుకాణాలకు సరఫరా చేయడానికి ముద్రించిన ప్రామాణిక గరిష్ట విక్రయ ధరతో జనరిక్ ఔషధాలను కొనుగోలు చేస్తుంది. వీటిని 15% లాభ మార్జిన్‌తో మాత్రమే జన ఔషధి కేంద్రాలు విక్రయిస్తాయి. ఇది రోగులకు భారీగా ప్రయోజనం చేకూరుస్తుంది. ప్రతి అమ్మకాన్ని కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేయాలి. తద్వారా రిటైలర్లు జనరిక్ ఔషధాల అమ్మకపు ధరలను మార్చటానికి వీలుండదు. చాలా అరుదైన సందర్భాలలో తప్ప జన ఔషధి దుకాణదారులు ఖరీదైన బ్రాండెడ్ మందులను విక్రయించరు. సంబంధిత అధికారుల ఆమోదంతో కొన్ని వ్యాధులకు జనరిక్ మందులు అందుబాటులో లేనప్పుడు మాత్రమే బ్రాండెడ్ మందులను విక్రయిస్తారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో ప్రవేశపెట్టబోయే ఈ జన ఔషధి కేంద్రాలకు సంబంధించి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తగు అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా స్థాయి బ్రాంచ్‌లకు కలెక్టర్లు ఛైర్మన్లుగా ఉంటారు సెకండరీ ఆసుపత్రుల్లో కూడా జన ఔషధి కేంద్రాల్ని ప్రవేశపెట్టాలని మంత్రి ఆదేశించారు. 17 ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులలో జన ఔషధి కేంద్రాల్ని ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనను ఆమోదించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, రోగులకు కలిగే ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఏరియా మరియు జిల్లా ఆసుపత్రులలో కూడా వాటిని నిర్వహించే అవకాశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఎంతో ప్రజోపయోగమైన జన ఔషధి కేంద్రాల్ని దేశ వ్యాప్తంగా నెలకొల్పాలని ప్రధాని నరేంద్ర మోడీ సూచించిన నేపథ్యంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

# పారిశ్రామికాభివృద్ధే మా ప్రభుత్వ లక్ష్యం -మంత్రి నారాయణ





**విజయవాడ,మే 10 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతోందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు . .పరిశ్రమలు స్థాపించే వారికి అన్ని రకాల వసతుల కల్పిస్తామన్నారు .స్థలం సమస్య తలెత్తకుండా ఒకే కాంప్లెక్స్ లో క్లస్టర్ లు, యూనిట్లు నెలకొల్పేందుకు ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ షెడ్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు . నెల్లూరు భగత్ సింగ్ కాలనిలో 12 కోట్లతో ప్రయోగాత్మకంగా నిర్మించనున్న ఎంఎస్ ఎం ఈ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ షెడ్ కు శనివారం సాయంత్రం మంత్రి నారాయణ శంఖుస్థాపన చేసారు .ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతా ఈ ప్రాంతంలోనే 1400 కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు .భగత్ సింగ్ కాలనీ వాసుల ఆనందానికి అవధుల్లేవన్నారు .రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం గా సీఎం చంద్రబాబు నాయుడు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. ప్రతీ ఇంటి నుంచి ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పమని చెప్పారు .పేద మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని సీఎం నిర్ణయించారన్నారు .అన్ని నియోజక వర్గాల్లో పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని ,రాష్ట్రం లోనే మొదటిసారిగా నెల్లూరు సిటీలో ఫ్లోటెడ్ ఫ్యాక్టరీ కి శంఖుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి షెడ్ లతో పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు . పరిశ్రమలు నెలకొల్పాలంటే ఎక్కువ స్థలం ,ఫ్యాక్టరీకి అవసరమైన నీరు, విద్యుత్... ఇలా ఎన్నో రకాల సదుపాయాలు కల్పించాలసి ఉంటుందన్నారు .భూమి దొరకకుంటే ఫ్యాక్టరీలు పెట్టేందుకు అవకాశం ఉండదని ,భూమి కావాలంటే టౌన్ లకు దూరంగా ఏదొక పల్లెటూరు కు దగ్గరగా వెళ్లిపోవాల్సి వస్తుందన్నారు . ఒక ఫ్యాక్టరీనో లేదా చిన్న కంపెనీయో స్థాపించాలంటే పట్టణాల్లో ఎక్కడా స్థలం కనబడదని తెలిపారు . అసమస్యకు పులుస్టాప్ పెట్టేందుకు పట్టణాల్లో యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు . ఉద్యోగాలు చేసే వారికి కంపెనీలు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం ఆలోచన చేసిందన్నారు . అందులోంచి వచ్చిందే ఈ ఫ్లోటెడ్ ఫ్యాక్టరీ షెడ్ ల ఏర్పాటని అన్నారు . ఫ్లోటెడ్ షెడ్ కు రెండు ,మూడెకరాలు ఉంటే సరిపోతుందని అందులో మల్టీ స్టోర్డ్ బిల్డింగ్ కడతారని తెలిపారు .వాటిని పరిశ్రమలు ఏర్పాటుచేసుకునేందుకు వీలుగా డివైడ్ చేస్తారన్నారు . ఈ రోజు శంఖుస్థాపన చేసుకున్నది కూడా అలాంటిదేనన్నారు . ఏపీఐఐసీ రెండెకరాల 40 సెంట్లు స్థలం కొనుగోలు చేసి ఈ షెడ్ ను మొత్తం 12 కోట్లతో %+%o2 విధానంలో ఇక్కడ మల్టీ స్టోర్డ్ బిల్డింగ్ నిర్మిస్తారని చెప్పారు . ఈ బిల్డింగ్ లో 26 యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు . గ్రౌండ్ ఫ్లోర్లో 14357 చదరపు అడుగుల విస్తీర్ణం లో 7 యూనిట్లు, ఫస్ట్ ఫ్లోర్లో 13980 చదరపు అడుగుల విస్తీర్ణం లో 9 యూనిట్లు, సెకండ్ ఫ్లోర్ లో 13980 చదరపు అడుగుల విస్తీర్ణం లో 10 యూనిట్లు ఏర్పాటుచేసుకునేలా డివైడ్ చేస్తామని తెలిపారు .ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతు నెల్లూరు ,సిటీ రూరల్ లో ఎంఎస్ ఎం ఈ పార్కులు ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు .అనుకున్నది సాధించే పట్టుదల ఉన్న వ్యక్తి మంత్రి నారాయణ అని కొనియాడారు .ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న ఆలోచన చాలా మంచిదన్నారు .నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఎం ఎస్ ఎమ్ ఈ పార్కు ఏర్పాటుకి మంత్రి నారాయణ కృషి చేసారన్నారు .భగత్ సింగ్ కాలనీకి గత ప్రభుత్వ నేతలు ద్రోహం చేస్తే , కాలనీ వాసులకు శాశ్వత ఇంటిపట్టాలతో పాటు ,నివాస ప్రాంతంలోనే ఎంఎస్ ఎం ఈ పార్కు పెట్టి ఉపాధి కల్పించాలని సంకల్పించి మాట నిలబెట్టుకున్న చేతల మంత్రిగా నారాయణ చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు .ఈ కార్యక్రమంలో నగర కమీషనర్ నందన్ ,ఆర్డీవో అనూష ,ఏపీఐఐసి జీఎం ప్రసాద్ ,జోనల్ మేనేజర్ శివకుమార్ ,టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ ,మాజీ జడ్పీటీసీ విజేతా రెడ్డి , టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు ,కార్పొరేటర్ షఫియాబేగం ,క్లస్టర్ ఇంచార్జ్ జాహీర్ ,టీడీపీ నేతలు పాల్గొన్నారు .

# ఎం ఎల్ ఏ,టిటిడి బోర్డు మెంబర్లకు సన్మానం



**నరసరావుపేట,కలంకౌంటర్ :** నరసరావుపేటకు విచ్చేసిన టిటిడి బోర్డు నెంబర్ జంగా కృష్ణమూర్తి , నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ని సన్మానించిన బత్తుల మురళి, చేగు వెంకటేశ్వరరావు.

# పాక్ కాల్పుల్లో మరో జవాన్ వీరమరణం



**న్యూఢిల్లీ, కలంకౌంటర్ :** జమ్మూలో పాక్ జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన జవాన్ సచిన్ యాదవ్‌రావు వనాంజే (29)సచిన్ యాదవ్‌రావు వనాంజే స్వస్థలం మహారాష్ట్ర – తెలంగాణ బార్డర్‌లోని నాందేడ్ జిల్లా తమ్లూర్ ఇవాళ స్వస్థలానికి సచిన్ యాదవ్‌రావు వనాంజే పార్థివదేహం

# జాతీయ రహదారిపై గూడూరు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం..

- ఆశా వర్కర్లు ఇద్దరు దుర్మరణం. నలుగురికి గాయాలు.

**గూడూరు (కృష్ణా జిల్లా),కలంకౌంటర్ :** మచిలీపట్నం విజయవాడ జాతీయ రహదారిపై గూడూరు సమీపంలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇరువురు ఆశా వర్కర్లు మృతి చెందారు. మృతుల వివరాలు తాడేపల్లి విజయలక్ష్మి( 45) గోపునేనిపాలెం పమిడిముక్కల మండలం. ఊటుకూరి దుర్గ (40) కపిలేశ్వరం పి.హెచ్.సి తాడంకి గ్రామం. ఇద్దరూ ఘటనా స్థలం వద్ద మృతి చెందారు. క్షతగాత్రుల వివరాలు వాణి తాడంకి గ్రామం, గుండె నాగమల్లేశ్వరి మద్రివాడ గ్రామం, గుండె నిర్మల జ్యోతి మద్రివాడ గ్రామం, మాగంటి సుజాత తాడంకి గ్రామం కు చెందినవారు. చికిత్స నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలింపు. ఉయ్యూరు దగ్గర పమిడిముక్కల మండలం తాడంకి గ్రామం నుండి మచిలీపట్నం రైల్వే స్టేషన్ శుభం కల్యాణ మండపంలో జరగనున్న ఆశ వర్కర్ల సదస్సుకు హాజరవ్వటానికి వస్తున్న ఆటోను గూడూరు మండలం తరకటూరు గ్రామం వద్ద ' కియా ' కారు ఢీ కొట్టింది. గూడూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదు - అసదుద్దీన్ ఒవైసీ

**హైదరాబాద్,కలంకౌంటర్ :** జవానులకు మద్దతుగా మనమందరం ఉండాలి పాకిస్తాన్ మాటిమాటికి మజాక్ చేస్తుంది.. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదు అమాయకులను, చిన్నపిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు అమ్మ కడుపులో నుండి ఈ భూమిపై పడినప్పుడు.. చచ్చే వరకు ఈ భూమి కోసమే బ్రతకాలి

# భారత్-పాక్ యుద్ధంపై ట్రంప్ సంచలన ప్రకటన




**న్యూఢిల్లీ, కలంకౌంటర్ :** కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి-ట్రంప్ తక్షణ సీజ్‌ఫైర్‌కు భారత్, పాక్ అంగీకరించాయి-ట్రంప్ రెండు దేశాలకు మధ్యవర్తిత్వం వహించాం-ట్రంప్ ఇరు దేశాలకు అభినందనలు తెలుపుతూ ట్రంప్ చేసిన పోస్ట్.

# భక్తులకు త్రాగునీరు, మజ్జిగ పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు





**తిరుపతి,కలంకౌంటర్ :** తిరుపతి తాతయ్యగుంట కేంద్రాలలో శనివారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఆలయంలో భక్తుల కొరకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరకు విచ్చేసే భక్తులకు త్రాగునీరు, మజ్జిగ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్నామని అన్నారు. గంగమ్మ తల్లి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. జాతర, విశ్వరూప దర్శనం రోజు భక్తులు ఎక్కువ సంఖ్యలో రానుండడంతో గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మంగళవారం జాతర రోజు, విశ్వరూప దర్శనం రోజు ఎవరెవరు ఎక్కడ ఉండాలి, ఎంతమంది స్టేజ్ పైన ఉండాలి, తదితర విషయాలపై ఉత్సవ కమిటీ, ఆలయ అధికారులు, పోలీసు అధికారులతో చర్చించామని అన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. ప్రథమ చికిత్సా కేంద్రం కూడా ఏర్పాటు చేశామని అన్నారు. భక్తులు అమ్మవారిని సంతోషంగా దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామని, ఎక్కడా తొందర పడకుండా ఓపిగ్గా అందరూ దర్శనం చేసుకోవాలని భక్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, డీఎస్పీ భక్తవత్సలం, సూపరింటెండెంట్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, ఆర్. ఓ. సేతుమాధవ్, ఆలయ ఈవో జయకుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డీసీపీ మహాపాత్ర, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# మురళి నాయక్ త్యాగాన్ని దేశం గుర్తుపెట్టుకుంటుంది - ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య




**జగ్గయ్యపేట,కలంకౌంటర్ :** కోదాడ రోడ్డులో గల మార్కెట్ యార్డు నందు రైతులు , నాయకులు తో కలిసి భారత సైన్యంలో విధులు నిర్వహిస్తూ శ్రీ సత్యసాయి జిల్లా కి చెందిన మురళి నాయక్ అనే సైనికుడు అమరుడయ్యారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, డి సి చైర్మన్ ఏలూరి గోపాలరావు, డి సి వైస్ చైర్మన్ మన్నె నారాయణరావు, వార్డు కౌన్సిలర్ పేరం సైదేశ్వర రావు, హరి నరసింహారావు రైతులు పాల్గొన్నారు.

# ఉండవల్లి శ్రీదేవిని మర్యాదపూర్వకంగా కలిసిన గోచిపాతల మోషే.....



**కందుకూరు,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవిని తాడేపల్లిలోని మాదిగ కార్పొరేషన్ కార్యాలయం నందు శనివారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా చైర్మన్ శ్రీదేవితో మోషే మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇవ్వనున్న సబ్సిడీ రుణాలలో మాదిగలకు అధికశాతం అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ సాధ్యమైనంత మేరకు సబ్సిడీ రుణాలలో మాదిగలకు అధికశాతం అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. చైర్మన్ ను కలిసిన వారిలో ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్ , ఆలూరి ఆనంద్ , దివి శ్రీధర్ తదితరులు ఉన్నారు.....

# దేశ రక్షణ నిధికి ప్రవీణ్ విరాళం అభినందనీయం - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

● రూ.25,000 చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేత



**కందుకూరు,కలంకౌంటర్ :** దేశ రక్షణ నిధికి కాకుమాని ప్రవీణ్ కుమార్ రూ.25,000 విరాళం ఇవ్వడం ఎంతో అభినందనీయమని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం కందుకూరు టిడిపి కార్యాలయంలో, శ్రీ సత్య సాయి జ్యువెలర్స్ యజమాని కాకుమాని ప్రవీణ్ కుమార్ ఈ విరాళాన్ని చెక్కు రూపంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం 24 గంటలూ అప్రమత్తంగా ఉండే మన సైనికుల ధైర్య సాహసాలను మనం ఎప్పటికీ మరిచిపోవద్దు. వారు కాపాడే గౌరవంతోనే మనం కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవితం గడుపుతున్నాం. దేశ భద్రత కోసం మనం చేసే సహాయం, విరాళాలు వారికి అండగా నిలుస్తాయని అన్నారు. దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ రక్షణ వ్యవస్థ బలోపేతంగా పనిచేస్తుంది అన్నారు... కాకుమాని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, 1971లో భారత్ %-% పాకిస్తాన్ యుద్ధ సమయంలో అన్న ఎన్టీఆర్ ఏర్పాటు చేసిన నిధిని గుర్తు చేసుకుంటూ, ఆయన స్ఫూర్తితోనే నేను ఈ విరాళాన్ని అంద చేస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు వెంకట సుధాకర్, తాత లక్ష్మీనారాయణ, కోట వెంకట నరసింహం, కోటా కిషోర్, ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, చక్కా వెంకట కేశవరావు, కంకణాల వెంకటేశ్వర్లు, కొత్త నరేంద్ర, ఇన్నమూరి నరసింహ, పబ్బిశెట్టి వరదరాజ, కటకం నరసింహారావు, గుర్రం అల్లూరయ్య, ఇస్కాల మధు, మద్ది ప్రసాద్, చల్లగాలి కిషోర్, అత్తోటి శ్రీహరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మాలకొండకు భారీ ఆదాయం రూ 12,73,205-లు



**కందుకూరు,కలంకౌంటర్ :** నియోజకవర్గంలోని ప్రసిద్ధి చెందిన ప్రముఖ ఆలయం వలేటివారిపాలెం మండలం మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. భక్తులు క్యూ లైన్ లో నిలబడి స్వామి దర్శించుకున్నారు. స్వామివారికి భారీ గా ఆదాయం రూ 12,73,205/-లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబి శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ అర్చకులు ఉదయం స్వామివారికిఅభిషేకం, అష్టోత్తరం నిర్వహించిస్వామివారిని కన్నుల పండుగ అలంకరించారు. శ్రీ లక్ష్మీ అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించారు. భక్తులు స్వామివారికి పొంగళ్ళు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. శనివారం స్వామివారి సన్నిధిలో 5వివాహాలు జరిగాయి. వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో కే వి సాగర్ బాబు దగ్గరుండి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో పర్యవేక్షించారు. వచ్చే శనివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి స్వామిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సూచన మేరకు ఆలయంలో అన్ని ఏర్పాట్లను ఆలయ ఈవో సాగర్ బాబు పర్యవేక్షిస్తున్నారు.

# గంగమ్మ తల్లిని దర్శించుకున్న టీటీడీ చైర్మన్



**తిరుపతి,కలంకౌంటర్ :** తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ను దర్శించుకున్న టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు , ఈ.వో. శ్యామలరావు , బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి , నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య , గంగమ్మ ఆలయ ఈ ఓ జయకుమార్ తదితరులు.

# వాసవి జయంతి ముగింపు సందర్భంగా భారీ అన్న సమారాధన





**పెడన,కలంకౌంటర్ :** పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవములు సంఘ అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రమునందు అత్యంత భక్తి శ్రద్ధలతో నేత్రపర్వంగా ఘనంగా నిర్వహించారు. శ్రీ వాసవి జయంతి ఉత్సవములు మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న నేతృత్వంలో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమానికి పెడన పట్టణ మండల పరిసర ప్రాంత ఆర్యవైశ్య సోదర సోదరీమణులు భారీగా తరలివచ్చి శ్రీ వాసవి మాత అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో విచ్చేసిన ఆర్యవైశ్యులు జై వాసవి జై జై వాసవి అను నామస్మరణతో శ్రీ వాసవి క్షేత్ర ఆలయ ప్రాంగణం మారు మోగింది. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాస్ కార్యదర్శి పద్మనాభుని వెంకటేశ్వరరావు పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరి సురేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి కే టి ఎన్ వి మురళీకృష్ణ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా కార్యదర్శిలు జవ్వాజి నాగు మండవల్లి కగేంద్ర సమయం మంత్రి కుమార్ ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు చిలకల శ్రీనివాస్ గుప్తా ఉత్సవముల కమిటీ కన్వీనర్ కొల్లు రాధాకృష్ణ గుప్తా కార్యవర్గ సభ్యులు భోజన పల్లి శ్యాంప్రసాద్ సభ్యులు ఉదయగిరి గోపాల్ పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు తమ్మన లక్ష్మీ తాయారు కోశాధికారి పొన్నూరు అపర్ణ కార్యవర్గ సభ్యురాలు కొల్లూరి అపర్ణ కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ ప్రధాన కార్యదర్శి జవాజి మాధవి కోశాధికారి తమ్మన అన్నపూర్ణ ఉపాధ్యక్షురాలు కొల్లూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# భారత సైనికుల సహాయనిధికి రూ.5 లక్షల విరాళం అందజేసిన చీరాల వాసి - జిల్లా ఎస్పీ తుషార్ డూడి






**బాపట్ల,కలంకౌంటర్ :** సైనికుల సహాయ నిధికి USA లో నివాసం ఉండే జిల్లాకు చెందిన చీరాల పట్టణ వాసి ఐదు లక్షల రూపాయలు విరాళం అందించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి కొనియాడారు. భారతదేశ సైనికుల సహాయనిధికి అందించవలసిందిగా కోరుతూ ఐదు లక్షల రూపాయల చెక్ ను అమెరికా లో ఉంటున్న బాపట్ల జిల్లా చీరాల పట్టణానికి చెందిన ఎన్ఆర్ఐ శనివారం జిల్లా ఎస్పీకి చీరాల ఒకటో పట్టణ ఇన్స్పెక్టర్ సుబ్బారావు ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత సైనికులు దేశ భద్రత కోసం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నారన్నారు. వారిని గౌరవించడమే కాదు, ఇటువంటి విపత్కర సమయాల్లో సాయంగా నిలవడం ప్రతి పౌరుడి బాధ్యతని తెలిపారు. ఈ సందర్భంలో బాపట్ల జిల్లాకు చెందిన ఎన్ఆర్ఐ చూపిన ఉదారత అభినందనీయమని కొనియాడారు. విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ దేశానికి సేవ చేయాలనే తపన వారి చర్యలో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఇలాంటి విరాళాలు అందించేవారు ఇతరులకు ప్రేరణగా నిలుస్తారన్నారు. బాపట్ల జిల్లా పోలీస్ విభాగం దేశభక్తికి కృతజ్ఞతలు తెలుపుతోందన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ స్వామి కళ్యాణం...

● ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు


● ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు, ...



**ఉలవపాడు,కలంకౌంటర్ :** మండలం లోని పెదపట్టపుపాలెం పంచాయతీ పరిధిలోని పల్లెపాలెం గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ స్వాములు కళ్యాణం సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యేకి వేద పండితులు ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.. అనంతరం మాట్లాడుతూ, శ్రీ సీతారాముల ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నానని ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం నాకు సంతోషంగా ఉందన్నారు.. గ్రామస్తులతో మాట్లాడిన ఎమ్మెల్యే , గ్రామ అభివృద్ధికి తనవంతు సహకారం తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామస్తులు పార్టీ నాయకులు మేళ తాళాలతో ఘనస్వాగతం పలికారు.... ఈ మహోత్సవంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆవారా గాడు...

వాడొక........
కాశ్మీర్ నోట్లోని బ్రెడ్ ముక్కను లాక్కొనే అంట్లకాకి.
ఉన్మాదాన్ని ఉపిరిగా తీసుకొనే తింగర సన్యాసి.
అసాంఘిక శక్తుల ఆముదపు చెట్టు కింద దాంకున్న కక్కుర్తి ఎదవ.
మూడు యుద్ధాలు చేసి చివరకు ముష్టేత్తిన అక్కుపక్షి.
తీవ్రవాది వేషం వేసుకొని శవాలపై మరమరాలు ఏరుకొనితినే పెంట మొహం
మానవత్వం అనే అక్షయ పాత్ర ను ముట్టకుండా,
దేశాలన్నీ అడుక్కుతినే ఎర్రిపీనుగా.
దేశ పాలన సరిగా చేయలేక,
విదేశీ కరెన్సీ కీ అమ్ముడు పోయిన అర మైండు వెధవ.
దేశాలన్నీ చివాట్లు పెట్టినా, బుర్రలేక కాలుదువ్వుతూ
పిచ్చుక గూడులో పీచుమిఠాయి
వెతికే పింజారివెధవ.
జీహాద్ కప్పులో ఉగ్రవాదపు ఉప్పేసుకొని కంపుకొట్టు పిచ్చోడు.
కాశ్మీర్ అందాలుచూడకుండా
ఆ అందాల కళ్ళల్లో కారం కొట్టిన బేవకూఫ్ .
పూలతోటలకు పురివిప్పిన నెమళ్ళకు మురిసిపోకుండా,
మంచుతో చేసేదే మంచూరియా అనుకునే తుప్రాసేదవ
మానవత్వం మాధుర్యం చూడకుండా.
ఎండ్రిన్ డబ్బాలో వేరుశనగకాయలు దాచుకు తినే ఎర్రి వెధవ.
వాడొక.......
పీచు మొహం
బొచ్చు పీకిన ఎలుగుబంటి
రాబందు రెట్ట
బొద్దింక క్లేశం.
టోటల్ గా మానవత్వం లేని మతోన్మాది.



**-గాదంశెట్టి. శ్రీనివాస్**
**ఉప్పుగుండూరు, ప్రకాశం జిల్లా.**

## పశు సంపద పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు.



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** పశు సంపదను పెంపొందించడమే కూటమి ప్రభుత్వ ఏకైక లక్ష్యం అని మాజీ ఎంపీ, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు అన్నారు. ప్రభుత్వం పశువులకు సబ్సిడీ ద్వారా ఇచ్చే పశువుల దాణా ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శనివారం స్థానిక 45వ డివిజన్ నందు గల పశువుల ఆసుపత్రిలో రైతులకు సబ్సిడీపై పశువుల దాణా ను పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కూటమి నాయకులతో కలిసి రైతులకు అందజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ పశు సంరక్షణ కోసం ప్రభుత్వం సహకారం అందిస్తోందని, కూటమి ప్రభుత్వం అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువుల ఆసుపత్రుల ద్వారా 555 రూపాయలకే పశు పోషకులకు సబ్సిడీపై దాణా అందించడం జరుగు తోందన్నారు. పశుపోషకుని ఆధార్ కార్డు,ఇత్యాదులు తీసుకుని వారి పేరు నమోదు చేయించుకుని దాణాను సబ్సిడీపై పశువుల ఆసుపత్రుల వద్ద పొందవచ్చన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం పశువులకు 32 లక్షల రూపాయల పైగా వ్యయం చేసి పశువులను పోషించే రైతులను ఆదుకునే విధంగా పశువులకు ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. పశు వైద్య శాలలలో ఉచిత వైద్యం అందించి మందులు అందజేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, డీసీఎంఎస్ చైర్మన్, బండి రామకృష్ణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని, 45 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్, కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు, గోపు సత్యనారాయణ, తెలుగు రైతు టౌన్ అధ్యక్షుడు ఆళ్ల మాధవ, పార్టీ నాయకులు, శేషగిరి, మరకాని పరబ్రహ్మం , కోస్తా మురళీకృష్ణ, విద్యాసాగర్, దిలీప్ కుమార్, విజయ్ కుమార్, కార్పోరేటర్ మరకాని సమతా కీర్తి, లంకి శెట్టి నీరజ, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి, నరసింహులు, పశువుల ఆసుపత్రి డిప్యూటీ డైరెక్టర్, ఎస్. నాగభూషణ బాబు, పశువుల ఆసుపత్రి అసిస్టెంట్ డైరెక్టర్, జె.వి. రమణయ్య, రైతులు పాల్గొన్నారు.

## బహ్రెయిన్ దేశంలో అమరజీవి జయంతి వేడుకలు

- ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్






**విజయవాడ, కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదేశాలు మేరకు అమరజీవి పొట్టిశ్రీరాములు 125వ జయంతి వేడుకలు ఏడాది పాటు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఉన్న దేశాలల్లో పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుంది. అంతర్జాతీయంగా తొలిసారిగా బహ్రెయిన్ దేశంలో తెలుగుకళాసమితి అధ్యక్షులు పి.జగదీష్ అధ్వర్యంలో శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్ మాట్లాడుతూ.. తెలుగు ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రసాధన కోసం ప్రాణత్యాగం చేసిన వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు ఆయన త్యాగం మరువలేనిదని అన్నారు. పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శమన్నారు. తెలుగువారి క్షేమం, అభివృద్ధి కోసం తన జీవితాన్ని అర్పించిన త్యాగమూర్తి అని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీపొట్టి శ్రీరాములు జీవిత చరిత్రను వీడియో ప్రదర్శించారు.



## డిజిపి సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ తుషార్ దూడి



**బాపట్ల,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా శనివారం రాష్ట్రంలోని వివిధ జిల్లాల ఎస్పిలు ఆపై స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ, ఇతర పలు అంశాల గురించి సమీక్షించారు. ఈ సమావేశానికి బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి స్థానిక క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా, రాష్ట్రంలోని వివిధ జిల్లాల ఎస్పీలు ఆపై స్థాయి అధికారులతో రాష్ట్ర డిజిపి గారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం ఏర్పాటు చేశారు. భద్రత ప్రమాణాలను పెంపొందించుకుని, శాంతి భద్రతల పరిరక్షణ, గంజాయి వంటి మాదక ద్రవ్యాలను అరికట్టుట, సీసీ కెమెరాల ద్వారా బోర్డర్ చెక్ పోస్టులను పరిశీలించుట, నిర్మానుష్య ప్రదేశాల్లో నేరాలు అధికంగా జరగటానికి అవకాశం ఉన్న ప్రాంతాల్లో డ్రోన్ ల ద్వారా నిఘా ఏర్పాటు చేసే విధానం.., పాత నేరస్తుల కదలికల పై నిఘా ఉంచడం.., జిల్లాలతో ఉన్న సరిహద్దు ప్రాంతాలు, జిల్లాలోని ముఖ్యమైన ప్రాంతాల్లో నాకాబంది, వాహనాలు తనిఖీలు నిర్వహించడం, గంజాయి వినియోగించేవారు అమ్మే వారి మీద నిఘా, పోలీస్ సిబ్బంది సంక్షేమం తదితర అంశాల విషయాల పై సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేసారని తెలిపారు. జిల్లా ఎస్పీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన ప్రజలకు సేవలందించుటకు జిల్లా పోలీస్ యంత్రాంగం సంసిద్ధంగా ఉందన్నారు. మీ పరిసర ప్రాంతాల్లో ఏమైనా అనుమానస్పద వస్తువులు కానీ, వ్యక్తులు కానీ గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు గాని లేదా 100/112 నంబర్ కి కానీ ఫోన్ చేసి తెలియపరచాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## నిరుపేద వికలాంగునికి చేయూత..



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** నిరుపేద వికలాంగ యువకుడికి సహాయ ఫౌండేషన్ ఆపన హస్తం అందించింది. కోన గ్రామానికి చెందిన రామాంజనేయులు వృత్తి రీత్యా తాపీ కార్మికుడు. ఇతడు పని పనిచేసుకుంటూ ఉండంగా గోడకూలి కాలు మీద పడడంతో కాలికి గాయం అయి కాలు కోల్పోవడం జరిగింది. ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. పేద కుటుంబానికి చెందిన ఇతడు బాస్కరపురంలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారన్నారు. సహాయ ఫౌండేషన్ 26 బియ్యం బ్యాగ్స్, మందులు, నిత్యావసరాలతో పాటు 5000/-రూపాయలు ఆర్థిక సాయం అందించారు.కార్యక్రమానికి సహకరించిన సభ్యులు అంకాల రామకృష్ణ, రమాదేవి, ఉమా మిత్రబృందం సాయం అందించిన సహాయ ఫౌండేషన్ కి ధన్యవాదాలు తెలిపారు. సంస్థ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ భాషా,మహిళ విభాగం అధ్యక్షురాలు కోన వెంకటేశ్వరమ్మ,రామకృష్ణ, బడుగు ఉమా,ఖాజా, రాజు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం ఉదయపు నడక మిత్రమండలి ,మహిళా విభాగం ఆధ్వర్యంలో 11.వ రోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి సహకరించిన దాత కంది హరిబాబు , కంది నాగేశ్వరరావు ఈ కార్యక్రమం లో అధ్యక్షులు జల్దు మురళి నాథ్ ,జోన్ చైర్మన్ కారుమూరి రాజేంద్రప్రసాద్ ట్రెజరర్ వేద లక్ష్మి నరసింహం ,వైస్ ప్రెసిడెంట్ ఏ ఆర్ కే బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్ కు ఘన నివాళులు



**కందుకూరు, కలంకౌంటర్ :** భారత పాక్ యుద్ధంలో ఆపరేషన్ సింధూర్ లో వీరమరణం పొందిన వీర జవాన్ మురళి నాయక్ కు కందుకూరు పట్టణంలో లోటస్ జెంట్స్ బ్యూటీ పార్లర్ యజమాని అర్జున్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కేశవరావు మాట్లాడుతూ భారత్ పాక్ యుద్ధంలో అమరుడైన తెలుగు రాష్ట్రానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందడం ఎంతో బాధాకరమని అన్నారు. మనం ఈరోజు ప్రశాంతంగా నిద్రపోతున్నామంటే అది దేశ సైనికుల గొప్పతనం అని అన్నారు. ఇటువంటి సమయంలో భారత సైనికులకు, ప్రధానమంత్రి మోడీకి మనమందరం అండగా నిలవాలని అన్నారు. ముందు అక్కడికి విచ్చేసిన వారందరూ మురళి నాయక్ చిత్రపటానికి నివాళులర్పించి, కొవ్వొత్తులతో సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, నరసింహం, ఇన్నమూరి శ్రీను, గుర్రం చిన అల్లూరయ్య, మహేంద్ర, కోటేశ్వరరావు, శేఖర్, ఎం పి ఎస్ షోరూం యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## వర్చ్యూసా క్యాంపస్ డ్రైవ్ - 11 మంది ప్రకాశం విద్యార్థుల విజయ యాత్ర



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో మే 9న మల్టీ నేషనల్ సంస్థ వర్చ్యూసా ఆధ్వర్యంలో ప్లేస్‌మెంట్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించబడింది. కెపిఒ అనాలిస్ట్ (హైదరాబాద్) ఉద్యోగాల కోసం జరిగిన ఈ డ్రైవ్‌లో ఈసిఇ, సిఎస్ఇ, ఇఇఇ, సైబర్ సెక్యూరిటీ, ఏఐ శాఖలకు చెందిన 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మూడు దశల్లో జరిగిన ఎంపిక ప్రక్రియలో 11 మంది విద్యార్థులు విజయాన్ని సాధించారు. కరస్పాండెంట్ డా. కె. రామయ్య మాట్లాడుతూ, “ప్రపంచ స్థాయి కెరీర్ అవకాశాలను అందించేలా మా విద్యార్థుల్ని తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ఈ విజయం మా స్థిరమైన శిక్షణా మిషన్‌కు నిదర్శనం. విజేతలకు హృదయపూర్వక అభినందనలు” అన్నారు. సాంకేతిక డైరెక్టర్ డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, “మా కళాశాల సాంకేతికత, నైపుణ్యాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోంది. ప్రతిసారీ మార్కెట్‌కు అనుగుణంగా శిక్షణను అందించడమే మా విధానం. విద్యార్థులే కాక, శిక్షక బృంద కృషికి ఇది ప్రశంసనీయ ఫలితం.” అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. చదలవాడ రవి కుమార్, ప్లేస్‌మెంట్ అధికారి ఎన్.ఎల్. సాహిత్య తో పాటు, అకాడమిక్ ఇన్చార్జి షేక్ నాగుల మీరవలి, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్లు నల్లూరి సుమలత, సి.హెచ్. భరద్వాజ్ లకు యాజమాన్యం అభినందనలు తెలిపింది.

## జన్మదినోత్సవం సందర్భంగా సన్మానం




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఉపాధ్యక్షుడు సామా కాంతారావు జన్మదినోత్సవం సందర్భంగా సన్మానించిన మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్,రంగనాయకులు తదితరులు.

## జన్మదిన శుభాకాంక్షలు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఉపాధ్యక్షుడు సామా కాంతారావు జన్మదినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య సమాజం ఆద్వర్యంలో సన్మానించిన సమాజం ఉపాధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్, జయవరపు ప్రసాద్, పొట్టూరి కిరణ్ , యండూరి శ్రీను పాల్గొన్నారు.

## ఛార్‌ధామ్ యాత్ర నిలిపివేత..



**ఢిల్లీ,కలంకౌంటర్ :** తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు యాత్ర నిలిపివేస్తూ ఆదేశాలు.. బద్రినాత్, కేదార్‌నాథ్, గంగోత్రి, యమునోత్రిలో భారీ బందోబస్తు.. హెలికాప్టర్ సేవలను నిలిపివేస్తూ కేంద్రం ఆదేశాలు

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com